RNI No.: APTEL/2022/83523

# వసంత ప్రభ

తెలుగు దిన పత్రిక

సంపుటి (Volum) -04 సంచిక (Issue)-63 విజయవాడ | సోమవారం 25 ఆగష్టు 2025 | పేజీలు : 4 | వెల: రూ. 2/-

## పోలవరం ముంచింది జగన్... పూర్తి చేస్తోంది చంద్రబాబు: అంబటికి కౌంటర్ ఇచ్చిన మంత్రి అనగాని

**అమరావతి, ప్రభప్రతినిధి** పోలవరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చకు రావాలంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు విసిరిన సవాల్‌పై రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రాజెక్టును పూర్తిగా గాలికొదిలేసిన వైసీపీ నేతలు ఇప్పుడు సవాళ్లు విసరడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టును ముంచింది జగన్ అయితే, దాన్ని పూర్తి చేసే బాధ్యత చంద్రబాబు తీసుకున్నారని ఆయన స్పష్టం చేశారు.మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... జగన్ ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్టును వరదల్లో ముంచి, రివర్స్ టెండరింగ్ అనే పేరుతో డయాఫ్రం వాల్‌ను పూర్తిగా విధ్వంసం చేశారని అనగాని ఆరోపించారు.

**సెక్యూరిటీగార్డ్స్ కావలెను**

లిబర్టీ ఎస్ ఐ క్యు ప్రైవేట్ లిమిటెడ్..
అంకూల్ పాటూర్ గ్రామం, చిల్లకూరు
మండలం తిరుపతి జిల్లా
సంప్రదించు నెంబర్లు,
9908515099,
9502006229,
8185098377
జీతం...రూ.13000.00

# దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

**ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై నిఘా పెట్టండి**
**యూరియా నిల్వలను తనిఖీ చేయండి**
**పక్కదారి పట్టిస్తే లైసెన్సులు రద్దు చేయండి**
**ధర పెంచి అమ్మితే కేసులు పెట్టండి**
**అంతిమంగా ఏ రైతుకూ ఇబ్బంది రాకూడదు**
**లభ్యత, సరఫరాలో తేడా రాకూడదు: సీఎం**



**అమరావతి, ప్రభప్రతినిధి** యూరియా సరఫరాపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయశాఖ అధికారులకు నిర్దేశించారు. ఎక్కడైనా పొరపాట్లు ఉంటే సరిచేసుకోవాలని, అదే సమయంలో ఎవరైనా ఫేక్ ప్రచారాలు చేస్తుంటే.. అలాంటి వారిని గుర్తించి, తగిన సమాధానం చెప్పాలని సూచించారు. అంతిమంగా ఎరువుల సరఫరా విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చేసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎరువుల లభ్యత, సరఫరాపై ఆదివారం సీఎస్, డీజీపీ, ఇంటెలిజెన్స్, విజిలెన్స్, వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా ఎరువుల లభ్యత, సరఫరాపై ఆరా తీశారు. ఖరీఫ్ అవసరాలకు తగ్గట్లు ఎరువులు, యూరియా అందుబాటులో ఉంచుకున్నామని అధికారులు సీఎంకు వివరించారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఎంత మేరకు ఎరువులను సరఫరా చేస్తున్నారని అధికారులను సీఎం అడిగారు. అనంతరం మాట్లాడుతూ... 'ప్రైవేట్ డీలర్లకు ఎరువుల కేటాయింపు తగ్గించి, మార్క్‌ఫెడ్ ద్వారానే రైతులకు ఎక్కువగా సరఫరా జరిగేలా చూడాలి. మార్క్‌ఫెడ్ ద్వారా 70శాతం ఎరువులు రైతులకు అందేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. రాష్ట్రానికి వచ్చే ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలి. యూరి యా, ఇతర ఎరువుల నిల్వలపై విజిలెన్స్ తనిఖీలు ముమ్మరం చేయాలి. యూరియాతో సహా అన్ని ఎరువుల నిల్వలనూ తనిఖీ చేయాలి. వ్యవసాయేతర అవసరాలకు యూరియా తరలిపోకుండా ఎక్కడికక్కడ కట్టడి చేయాలి. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే.. కేసులు నమోదు చేయడానికి కూడా వెనుకాడొద్దు. ధరలు పెంచి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోండి. ఎరువులను పక్కదారి పట్టించిన డీలర్ల లైసెన్సులను రద్దు చేయండి' అని సీఎం ఆదేశించారు. అలాగే, ఐఎంఎఫ్ఎస్ పోర్టల్‌లో ఏమేరకు సమాచారం అప్‌డేట్ అవుతోందని సీఎం ఆరా తీశారు.

## 28 నుంచి విశాఖలో జనసేన సమావేశాలు




**మహారాణిపేట ప్రభప్రతినిధి** : జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశాలను పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు విశాఖలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విశాఖ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 28వ తేదీ నుంచి ఇవి మూడ్రోజులు జరుగుతాయన్నారు. సమావేశాల ఏర్పాట్లను ఆదివారం ఆయన పోలీసులు, జీవీఎంసీ అధికారులతో పాటు పరిశీలించారు. జనసేన ఎమ్మెల్యేలు, నేతలతో కలిసి 'సేనతో సేనాని' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ.. 28న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీ ఉంటుందని.. మర్నాడు పార్లమెంటు నియోజకవర్గాలవారీగా ఆది నుంచీ పార్టీ కోసం కష్టపడి, వైసీపీపై పోరాటం చేసిన కార్యకర్తలు, ఆహ్వానితులతో సమావేశం ఉంటుందని... చివరి రోజు 30న పార్టీ రాష్ట్రస్థాయి క్రియాశీల కార్యకర్తల విస్తృతస్థాయి భేటీ జరుగుతుందని.. మధ్యాహ్నం ఒంటి గంటకు బహిరంగ సభ ప్రారంభమవుతుందని, సాయంత్రం ఆరు గంటలకు పవన్ కల్యాణ్ ప్రసంగిస్తారని వెల్లడించారు. ఈ సమావేశాల్లో మహిళల బాధ్యత, అందరికీ రక్షిత నీరు, ఉపాధి కల్పన తదితర అంశాలతోపాటు కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలనపై చర్చించనున్నట్లు తెలిపారు. జనసేన నేతలు, కార్యకర్తలు.. కూటమిలో మిగిలిన 2 పార్టీల నేతలతో కలి సి ఏ విధంగా పనిచేయాలి... సోషల్ మీడియా వేదికగా వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను ఎలా తిప్పికొట్టాలో చర్చ జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం పై తమ అధినేత దిశానిర్దేశం చేస్తారని చెప్పారు.

## విశాఖలో ప్రకృతి వైద్య కళాశాల



**అమరావతి, ప్రభప్రతినిధి** ఆయుర్వేద, హెూమియో, యునాని, ప్రకృతి వైద్యం వంటి సేవలను ప్రజలకు మరింత చేరువచేసే లక్ష్యంతో కొత్త ఆస్పత్రుల ఏర్పాటు చర్యలను కూటమి ప్రభుత్వం వేగవంతం చేసిందని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఈ చర్యల్లో భాగంగా తొలి ప్రకృతి వైద్య కళాశాల విశాఖపట్నంలో ఏర్పాటు కానుందని ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఈ ప్రకృతి వైద్య కళాశాలలో ప్రవేశాలు ప్రారంభమవుతాయని తెలిపారు. విశాఖ, కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆస్పత్రులు సిద్ధమవుతున్నాయని చెప్పారు. విశాఖలోనే ప్రభుత్వ ఆయుర్వేద మందుల తయారీ, నాణ్యత పరీక్షల ప్రయోగశాల కూడా రాబోతోందన్నారు. కేంద్రం 2016-17లో నేచర్ క్యూర్ ఆస్పత్రి, రెండు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆస్పత్రుల ఏర్పాటుకు ఆమోదం తెలిపిందని, అప్పటి టీడీపీ ప్రభుత్వం చేసిన కృషిని.. ఆ తర్వాత వైసీపీ సర్కారు కొనసాగించకుండా బాధ్యతారహితంగా వ్యవహరించిందని మండిపడ్డారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం చూపుతున్న చొరవతో కాకినాడ ఆస్పత్రికి రూ.7.17 కోట్లు, విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఆస్పత్రికి రూ.14.85 కోట్లు, ప్రకృతి వైద్య కళాశాలకు రూ.4.08 కోట్లు మంజూరయ్యాయని వివరించారు. విశాఖలోని విమ్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసే ప్రకృతి వైద్య కళాశాలలో 2026-27 నుంచి 'బ్యాచిలర్ ఆఫ్ నాచురోపతి అండ్ యోగా సైన్సెస్' కోర్సుల్లో తరగతులు ప్రారంభమవుతాయని, ఈ కోర్సుల్లో 50 సీట్ల భర్తీకి కేంద్రం ఆమోదం తెలుపుతుందని అన్నారు. ఈ కళాశాల పక్కనే రూ.14.85 కోట్ల వ్యయంతో 50 పడకలతో చేపట్టిన ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆస్పత్రి నిర్మాణ పనులు కూడా పూర్తయ్యే దశలో ఉన్నాయన్నారు. విశాఖ పరిధిలోని శొంఠ్యాం ప్రాంతంలో రూ.6 కోట్లతో ఆయుర్వేద ఫార్మసీ, డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్‌లకు భవన నిర్మాణాలు పూర్తవుతున్నాయని, రూ.5 కోట్లతో పరికరాలు, యంత్రాల కొనుగోళ్ల ప్రక్రియ జరుగుతోందని మంత్రి చెప్పారు. కాకినాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో 50 పడకలతో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆస్పత్రి భవన నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయన్నారు. ఇక్కడ ఆయుర్వేద, హెూమియో, యునాని వైద్య సేవలు ప్రారంభించేందుకు వైద్య పరికరాలు, యంత్రాల కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. 3నెలల్లోగా ఈ ఆస్పత్రి సేవలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. నేషనల్ ఆయుష్ మిషన్ కింద కాకినాడ, ధర్మవరంలో ఆయుర్వేద వైద్య కశాశాలల ఏర్పాటుకు కేంద్ర ఆయుష్ శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

## బాపట్ల జిల్లాలో భారీ చోరీ... కంటైనర్ లారీ నుంచి 255 ల్యాప్ టాప్ లు మాయం!

**బాపట్ల ప్రభప్రతినిధి** బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం మేదరమెట్ల వద్ద జరిగిన భారీ చోరీ ఘటన వ్యాపార వర్గాలలో ఆందోళన కలిగిస్తోంది. ముంబయి నుంచి చెన్నైకి ఒక కంపెనీకి చెందిన ఎలక్ట్రానిక్ వస్తువులను నాలుగు కంటైనర్లలో తరలిస్తుండగా, ఒక కంటైనర్‌లోని 255 ల్యాప్‌టాప్‌లను దుండగులు చాకచక్యంగా అపహరించారు. ఈ క్రమంలో అద్దంకి మండలం చిన్నకొత్తపల్లి వద్ద కంటెయినర్ అలారం బ్రేక్ అయినట్లు కంపెనీ ప్రతినిధులకు సమాచారం అందింది. ఈ ఘటన శనివారం జరగగా, కంపెనీ ప్రతినిధులు వెంటనే స్పందించారు. అయితే అప్పటికే లారీ డ్రైవర్, క్లీనర్ అక్కడి నుంచి పరారయ్యారు. దీనిపై నిన్న మేదరమెట్ల పోలీస్‌స్టేషన్‌లో కంపెనీ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై చీరాల డీఎస్పీ మొయిన్ మీడియాతో మాట్లాడుతూ.. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చోరీకి గురైన ల్యాప్‌టాప్‌ల విలువ సుమారు రూ.1.85 కోట్లు ఉంటుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.



## అంతరిక్షంలోకి వెళ్తాననుకోలేదు

**న్యూఢిల్లీ, :** బాల్యంలో తాను చాలా బిడియస్థుడినని, ఎవరితోనూ కలిసేవాడిని కాదని భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా తెలిపారు. అంతరిక్షంలోకి వెళ్తానని కలలో కూడా అనుకోలేదని చెప్పారు. ఆదివారం భారత వైమానిక దళం (ఐఏఎఫ్) నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చిన్నతనంలో రాకేశ్‌శర్మ అంతరిక్ష ప్రయాణానికి సంబంధించిన కథలు వింటూ పెరిగానని గుర్తుచేసుకున్నారు. అయితే అప్పట్లో నింగిలోకి వెళ్లాలనే ఆలోచన లేదన్నారు. మరోవైపు, గగన్‌యాన్ వ్యోమగాములు శుభాన్షు శుక్లా, పి.వి. నాయర్, అజిత్ కృష్ణన్, అంగద్ ప్రతాపను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సన్మానించారు. అంతరిక్ష పరిశోధనల్లో భారత్ ఆకాంక్షలకు ప్రతీకలుగా నిలిచిన వీరు మన దేశానికి గర్వకారణమని ప్రశంసించారు. "నాది లఖ్‌నవూ పార్లమెంట్ నియోజకవర్గం. శుభాన్షు శుక్లా అక్కడివాడే. అతను కూడా మా ఓటరు" అని రాజ్‌నాథ్ అన్నారు.

## కలెక్టర్లకు మరింత పవర్



**అమరావతి, ప్రభప్రతినిధి** జిల్లాల అభివృద్ధిలో కలెక్టర్లది కీలక పాత్ర. అన్ని శాఖలపైనా వారికి పట్టు ఉంటుంది. కానీ, అధికారాలు మాత్రం కొన్నే ఉంటాయి. కీలకమైన అంశాల్లో చాలా పరిమితమైన అధికారాలే ఇచ్చారు. దీంతో ఇప్పటికీ పలు విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వ విభాగాధిపతులు, కార్యదర్శుల స్థాయి నిర్ణయాల కోసం కలెక్టర్లు ఎదురు చూస్తున్నారు. తహసీల్దార్ స్థాయిలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్న కొన్ని అంశాలు రాష్ట్ర స్థాయిలో కేంద్రీకృతమయ్యాయి. దీంతో కొన్ని ముఖ్యమైన అంశాల్లో జిల్లా కలెక్టర్ కూడా ఏమీచేయలేక పోతున్నారు. ముఖ్యంగా భూ సంబంధిత విషయాల్లో నిర్ణయాల కోసం ప్రభుత్వం వద్దకు పరిగెత్తాల్సి వస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో.. 2012లో ఆంధ్రప్రదేశ్ భూ కేటాయింపు పాలసీని ఖరారు చేసే సమయంలోనే ఈ అంశంపై చర్చ జరిగింది. భూ సంబంధిత విషయాల్లో కలెక్టర్లకు అధికారం ఇచ్చే అంశంపై అప్పట్లోనే దృష్టి పెట్టారు. కానీ, ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. భూకేటాయింపుల ప్రక్రియను రాష్ట్ర స్థాయిలో కేంద్రీ కృతం చేశారు. ఇప్పుడు ఆ విధానం వచ్చి 13 ఏళ్లు పూర్తికావొస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లకు కీలక అధికారాలు ఇచ్చి, కొన్ని అంశాల్లో పాలనా నిర్ణయాలను మరింత సులభతరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనిలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, విభాగాలకు వాటికి అవసరం ఉన్న మేరకు భూములను జిల్లా స్థాయిలోనే కలెక్టర్ కేటాయించేలా, ఆ భూముల ధరలను నిర్ణయించేలా అధికారం కల్పించాలని భావిస్తున్నారు. వాస్తవానికి ప్రభుత్వ సంస్థలకు 5 ఎకరాల మేరకు భూమిని కేటాయించే అధికారం కలెక్టర్లకు ఉంది. అదేవిధంగా భూమి ధరను రూ.50 లక్షల వరకు ఖరారు చేసే అధికారం కూడా ఇచ్చారు. కానీ, రాష్ట్రస్థాయిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ భూ నిర్వహణ సంస్థ(ఏపీఎల్ఎంఏ) ఆ బాధ్యతను తీసుకుంది. దీంతో కలెక్టర్లకు అధికారం ఉన్నా అది ఆచరణలోకి రాలేదు. ఫలితంగా కలెక్టర్లు ఇప్పటికీ భూ సంబంధిత కీలక ప్రతిపాదనలు ఏపీఎల్ఎంఏకే పంపిస్తున్నారు.



## ఓట్ల తారుమారుకు మోదీ యత్నం

అరారియా, ఆగస్టు 24: ఓటర్ల జాబితాలను తారుమారు చేసేందుకు ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. బిహార్లో జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) ద్వారా పేదల ఓట్లు దొంగిలించాలని ఆయన అనుకుంటున్నారని విమర్శి?ంచారు. చిన్న పిల్లలు సైతం 'ఓట్ల దొంగా.. గద్దె దిగు' అంటున్నారని.. ఈసీ వారితో మాట్లాడాలని సూచించారు. ఆయన చేపట్టిన 'ఓటర్ అ?ధికార యాత్ర' ఆదివారం అరారియా చేరుకుంది. ఓటర్ అధికార యాత్ర సందర్భంగా రాహుల్, తేజస్వి బుల్లెట్‌పై కాసేపు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తి భద్రతావలయాన్ని ఛేదించుకుని వచ్చి రాహుల్ ఎడమ భుజంపై ముద్దుపెట్టాడు. వెంటనే భద్రతాసిబ్బంది అతడిని కొట్టి సెక్యూరిటీ జోన్‌కు దూరంగా తీసుకెళ్లి వదిలిపెట్టారు. ఇదిలా ఉండగా, బిహార్లో ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా చేపట్టిన ఓటర్ల డాక్యుమెంట్ల తనిఖీ ముమ్మరంగా సాగుతోందని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. ఇప్పటివరకు 98.2 శాతం మంది డాక్యుమెంట్లు సమర్పించారని తెలిపింది. ధ్రువపత్రాలకు ఇంకా 8రోజుల సమయం మాత్రమే ఉందని పేర్కొంది.

# సంపాదకీయం

## జగన్ మాత్రమే ముద్దు...కేసీఆర్ ఎందుకు వద్దు ?

దేశంలో ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరుగుతున్నాయి. అధికార ఎన్డీయే విపక్ష ఇండియా కూటమి రెండూ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఎన్డీయేకి ఉండాల్సిన మిత్రులు ఆ కూటమిలో ఉన్నారు. ఇండియా కూటమికి పాతిక మందికి పైగా మిత్ర పార్టీలు ఉన్నాయి. ఇక ఈ రెండు కూటములలో లేని పార్టీలు న్యూట్రల్ గా ఉన్నవి దేశంలో ఉన్నాయి. తెలుగునాట చూస్తే జగన్ నాయకత్వంలోని వైసీపీ కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ఉన్నాయి. అయితే జాతీయ రాజకీయ పార్టీల చూపు తెలుగు రాష్ట్రాలలోని ఈ రెండు ప్రాంతీయ పార్టీల మీద ఎలా ఉంది వారి ఆలోచనలు ఈ తీరుగా ఉన్నాయన్నది కొత్త విశ్లేషణగా ముందుకు వస్తోంది. ఇక ఎన్డీయే ఉప రాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ ని ఎంపిక చేసిన వెను వెంటనే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఫస్ట్ ఫోన్ కాల్ చేసింది ఏపీలోని వైసీపీకే అని అంటున్నారు. న్యూట్రల్ పార్టీలు దేశంలో చాలా ఉన్నాయి. కానీ జగన్ కే ఫోన్ కాల్ ఎందుకు అన్నదే ఒక చర్చ. అదే సమయంలో జగన్ కి చేసిన మాదిరిగా మరో తెలుగు ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ కి ఎందుకు చేయలేదు అన్నది కూడా చర్చగా ఉంది. కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ జగన్ కి ఫోన్ చేసి మద్దతు కోరితే. మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాకు బీఆర్ఎస్ మద్దతు అవసరం లేదని తేల్చి చెప్పారు. ఈ రాజకీయ లెక్కలేంటి : ఏపీలో వైసీపీకి లోక్ సభ రాజ్యసభ కలిపి మొత్తం 11 మంది ఎంపీలు ఉన్నారు అదే బీఆర్ఎస్ కి లోక్ సభలో ఎంపీలు లేరు. రాజ్యసభలో నలుగురు ఉన్నారు. ఇలా సంఖ్యాపరంగా చూస్తే బీఆర్ఎస్ కంటే మూడు రెట్లు ఎక్కువ బలం వైసీపీకి ఉంది అని ఆ పార్టీకి చేశారా అన్నది ఒక ప్రశ్న. అయితే రాజకీయాల్లో ఒక్క సీటు కూడా ఇంపార్టెంటే. అందువల్ల బీఆర్ స్ కి ఉన్న నలుగురూ అవసరమే. కానీ తెలంగాణా రాజకీయాల్లో చూస్తే కనుక బీఆర్ఎస్ ని పక్కన పెట్టి బీజేపీ ఎదగాలని అనుకుంటోంది. అందువల్ల బీఆర్ఎస్ మద్దతు ఈ రోజు తీసుకుంటే రేపటి రోజున ఆ పార్టీ విషయంలో కొంత సాఫ్ట్ కార్నర్ చూపించాల్సి ఉంటుందని అది బీజేపీ ఎదుగుదలకు మంచిది కాదని భావించే అలా చేశారు అన్నది ఒక చర్చ. ఇదంతా వ్యూహాత్మకంగానే చేశారు అన్నది కూడా చెబుతున్నారుఇక వైసీపీకి ఫోన్ చేసి మద్దతు కోరాల్సినంత ఇబ్బంది అయితే బీజేపీకి లేదు. వారికి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్ధిని గెలిపించుకునే టంత బలం ఉంది. కానీ ఎందుకు అంటే జగన్ వేరే కూటమి వైపు వెళ్లరాదు అన్నది ఒక వ్యూహం. తాము పక్కన పెడితే ఎక్కడ ఇండియా కూటమి ఆప్షన్ తీసుకుంటుందో అన్న ఆలోచన. పైగా ఏపీ రాజకీయాల్లో బీజేపీకి పెద్దగా బలం అంటూ లేదు. ఆ పార్టీ ఇప్పట్లో అధికారంలోకి వచ్చేది కూడా లేదు అందువల్ల వైసీపీ మద్దతు తీసుకున్నా పెద్ద ఇబ్బంది అయితే రాదు. రేపటి రోజున అంటే 2029 నాటికి వైసీపీకి ఎక్కువ ఎంపీ సీట్లు వస్తే కేంద్రంలో అధికారానికి కూడా మద్దతు కోసం ఈ రకంగా ముందస్తు బంధం వేసినట్లుగా కూడా ఈ ఫోన్ కాల్ ఉంటుందని అంటున్నారు. మొత్తానికి జగన్ విషయంలో బీజేపీ పెద్దల ఆలోచన బహుముఖంగా ఉన్నాయి. అదే బీఆర్ఎస్ విషయంలో చూస్తే కనుక తనకు రాజకీయ ప్రత్యర్ధి గా భావిస్తున్నారు. అందుకే జగన్ అంటే ముద్దు కేసీఆర్ అంటే వద్దు అన్నది ఒక విధానంగా పెట్టుకున్నారు అన్నది ఒక విశ్లేషణగా కనిపిస్తోంది




## కాంగ్రెస్, బీజేపీ ఉచ్చులో పడకండి.. బీహారీలకు ప్రశాంత్ కిశోర్ హెచ్చరిక

బీహార్ ప్రజలను కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తప్పుదోవ పట్టిస్తున్నాయని ఎన్నికల వ్యూహకర్త, జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలను వదిలేసి 'ఓట్ చోరీ' పైనే పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయని అన్నారు. ఆర్జేడీ పార్టీ సూచనల ప్రకారమే రాహుల్ గాంధీ నడుచుకుంటున్నాడు తప్ప బీహారీల సమస్యలపై ఆయన దృష్టి పెట్టడంలేదని మండిపడ్డారు.ఎన్నికల వేళ రాహుల్ గాంధీని నరేంద్ర మోదీ, నరేంద్ర మోదీని రాహుల్ గాంధీ పరస్పరం విమర్శించుకుంటున్నారని చెప్పారు. ఆ పార్టీల ఉచ్చులో పడొద్దంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. బీహార్ లో అసలైన సమస్యలు పేదరికం, నిరుద్యోగం, వలసలు, సరైన విద్యా సౌకర్యాలు లేకపోవడం.. వంటి వాటిని ప్రధాన పార్టీలు గాలికి వదిలేశాయని ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు.

## బీహార్‌లో రాహుల్-తేజస్వి బైక్ యాత్ర.. వీళ్లు యువరాజులంటూ బీజేపీ ఎద్దేవా

బీహార్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర' ఉత్సాహంగా కొనసాగుతోంది. రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ప్రారంభించిన ఈ యాత్రలో భాగంగా ఆదివారం ఇరువురు నేతలు అరరియా జిల్లాలో బుల్లెట్ బైక్‌పై ప్రయాణించి అందరి దృష్టిని ఆకర్షించారు. రాహుల్, తేజస్వి బైక్‌పై వెళ్తుండగా ప్రజలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి వారికి అభివాదం చేశారు.ఈ నెల 17న ససారంలో ప్రారంభమైన ఈ 16 రోజుల యాత్ర మొత్తం 1,300 కిలోమీటర్ల మేర 20కి పైగా జిల్లాల గుండా సాగనుంది. సెప్టెంబర్ 1న పాట్నాలో భారీ బహిరంగ సభతో ఈ యాత్ర ముగియనుంది. యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్.. ఇండియా కూటమిలోని ఇతర నేతలతో కలిసి అరరియాలో మీడియా సమావేశంలో మాట్లాడనున్నారు.ఈ యాత్రపై సొంత సోదరుడి నుంచే తీవ్ర విమర్శలు రావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. తేజస్వి యాదవ్ సోదరుడు, ఆర్జేడీ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యే తేజ్ ప్రతాప్ యాదవ్ వారిద్దరిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. "రాహుల్, తేజస్వి ఏసీ కార్లలో తిరుగుతున్నారు. కనీసం ప్రజలతో కరచాలనం కూడా చేయడం లేదు. తాము సామాన్యులమని చెప్పుకుంటూ సామాన్య ప్రజలకు దూరంగా ఉంటున్నారు. మేము హెలికాప్టర్లలో తిరిగేవాళ్లం కాదు, క్షేత్రస్థాయి నాయకులం" అని ఆయన విమర్శించారు.మరోవైపు, బీహార్ డిప్యూటీ ముఖ్యమంత్రి, బీజేపీ నేత సమ్రాట్ చౌదరి కూడా ఈ యాత్రను ఎద్దేవా చేశారు. "రాష్ట్రంలో కొంతమంది యువరాజులు తిరుగుతున్నారు. ఒకరి తండ్రి 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా, తల్లి కూడా ముఖ్యమంత్రిగా పనిచేశారు" అంటూ వారసత్వ రాజకీయాలపై విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీ యాత్రను లాలూ ప్రసాద్ యాదవ్ స్వయంగా జెండా ఊపి ప్రారంభించడాన్ని ఆయన గుర్తుచేశారు.అంతకుముందు శనివారం కతిహార్ జిల్లాలో జరిగిన సభలో మాట్లాడిన రాహుల్ గాంధీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీజేపీ పేదలకు అవకాశాల ద్వారాలు మూసివేసిందని ఆరోపించారు.

# వెంకటగిరి పట్టణంలో చెస్ పోటీలు




**ప్రభా ప్రతినిధి.. వెంకటగిరి** వెంకటగిరి పట్టణంలో ఓపెన్ చెస్ టోర్నమెంట్ నర్రా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటగిరి రాజా కుటుంబీకులు సర్వజ్ఞకుమార యాచంద్ర పాల్గొని టోర్నమెంటు ప్రారంభించారు ఈ సందర్భంగా సర్వజ్ఞ కుమార చంద్ర ప్రసంగించారు చెస్ ఆట నాకు ఎంతో ఇష్టమైన ది నేను చెస్ ఆడుతాను భారతదేశంలోని పుట్టిన ఆట చెస్ చాణక్య వంటి వారు చెస్ ఆట ఆడేవారుపూర్వం నుంచి చెస్ ఆట ఉంది ఈరోజు ఎన్నో పనులవల్ల ఒత్తిడికి లోనయి అట్టివారికి చెస్ ఆట ఆడటం వలన చాలా ఉపశాంతి కలుగుతుందని తెలిపారు ఆలోచన అంతా ఆటపై కేంద్రీకరించి చెస్ ఆట ఆడవలసి ఉంటుందని అందువల్లఆటగాళ్లకు ఏకాగ్రత శక్తి పెరుగుతుందని వివరించారు ఆంధ్రప్రదేశ్ చెస్ అకాడమీ అధ్యక్షులు సుమన్ మాట్లాడుతూ క్రీడలను ఆనాడు ప్రోత్సహించింది



వెంకటగిరిలో సంస్థానాధితులురాజా గారు ముఖ్యంగా క్రికెట్ ప్రోత్సహించారని ఎన్నో టోర్నమెంట్స్ నిర్వహించారని తెలిపారు ఈనాడు ఈ చెస్ టోర్నమెంటును నరా విజయకుమార్ నిర్వహిస్తున్నారని స్థానిక చెస్ టోర్నమెంట పట్టణస్థాయి కాకుండా జిల్లా స్థాయి జాతీయస్థాయి ఆటలకు ఎంపిక కావాలని ఈ సందర్భంగా కోరారు వెంకటగిరి చేనేతకలకు ప్రసిద్ధి చెందిందని జాతీయ చేనేత దినోత్సవం ఆగస్టు ఏడో తారీఖున వెంకటగిరి కి చెందిన శ్రీనివాసులు రాష్ట్రపతి చేతుల మీదుగా సంత కబీర్ అవార్డును అందుకున్నారని గుర్తు చేశారున్యాయవాది గుండు మనోజ్ చెస్ టోర్నమెంట్ నిర్వహించడం విజయ్ కుమార్ ను అభినందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త గుణకల ధనంజయ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి వ్యాపారవేత్త హరీష్ పాల్గొన్నారు గెలుపొందిన చెస్ క్రీడాకారులు కు సాయంత్రం బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు ఆ కార్యక్రమానికి సీనియర్ చెస్ క్రీడాకారుడు ఆది కేశవులు యూట్యూబ్ సురేషు భాస్కర్ యాదవ్ మూర్తి చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ పరంధామయ్య అలిమిలినాగార్జున సుమన్ పాల్గొని క్రీడాకారులకు బహుమతులను అందించారు

## ఏనుగు వాహనం పై కళకళలాడుతూ దర్శనం ఇచ్చిన భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి

**అంగరంగ వైభవంగా శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ఆరాధన మహోత్సవాలు**

**ఏడు రోజులు వైభవంగా పూర్తి చేసిన ఆరాధనలు**

**రోజుకో అవతారంలో కనిపించిన అవధూత**

**భక్తి శర్ధాలతో పూజలు పురస్కారాలతో భగవంతునీ ఆరాధించిన భక్తులు**



**చిట్టమూరు ప్రభా ప్రతినిధి :** చిట్టమూరు మండలంలోని ఆరూరు గ్రామ పంచాయితీ తంబువారిపాలెం లో ఆరు సంవత్సరాలుగా శ్రీశ్రీశ్రీ భగవాన్ వెంకయ్య స్వామి అఖండ జ్యోతి వెలుగుతో చుట్టుపక్కల భక్తుల పూజలను అందుకుంటున్న భక్తులు శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి నీ భక్తులు కోరుకున్న వారికి కొంగు బంగారం గా కోర్కెలు తీర్చే అవధూతగా అవతరించిన భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఎన్నో సంవత్సరాలుగా నెల్లూరు జిల్లాలోని గొలగమూడి సమీపంలో సమాధి అయిన భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి నిత్యం పూజలతో నిరంతరం నిత్య అన్నదానం ఆకలి తీర్చే భగవంతుడిగా కోర్కెలు తెరిచి శక్తివంతుడుగా నిరంతరం పూజల అందుకుంటున్న భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఇప్పుడు చిట్టమూరు మండలంలోని ఆరూరు గ్రామ పంచాయతీ తంబు గారి పాలెం సమీపంలో పూజారి సురేష్ ఆశయాలతో చిన్న గుడితో ప్రారంభించిన ఆయన భక్తి శ్రేయస్సులతో, గ్రామస్తులు, దాతలు సహాయ సహకారాలతో పెద్ద దేవాలయాన్ని నిర్మించాలని పట్టుదలతో ప్రయత్నిస్తున్నాడు ఇప్పుడు ఆలయ నిర్మాణం జరుగుతుంది. రాబోయే రోజుల్లో పుణ్య క్షేత్రంగా మారబోతుంది. ఆరు ఆరాధోత్సవాలు పూర్తిచేసుకుని. ఏడువా ఆరాధోత్సవం సందర్భంగా వారం రోజులు ఆరాధన మహోత్సవాలు జరిగే క్రమం లో భగవంతుడు ఒక్కొక్క రోజు ఒక్కొక్క అవతారంతో గ్రామంలోకి సందర్శించిన భగవాన్ వెంకయ్య స్వామి కి భక్తులు పూజలు ఇలా అందుకున్నారు., సోమవారంనుంచి జరిగినకార్యక్రమాలు కింద విధంగా ఉన్నాయి.

1.సోమవారం ఉదయం విభూది అలంకరణ రాత్రి చంద్రప్రభ వాహన సేవ ఉయ్యాల సేవ భజనలు 2.మంగళవారం ఉదయం సింధూరం అలంకరణ రాత్రి హనుమంతు సేవ ఉయ్యాల సేవ భజనలు 3.బుధవారం ఉదయం కూరగాయల అలంకరణ రాత్రి పులి వాహన సేవ ఉయ్యాల సేవ భజనలు 4.గురువారం ఉదయం పూల అలంకరణ రాత్రి గరుడవాహన సేవ ఉయ్యాల సేవ భజనలు5.శుక్రవారం ఉదయం చందన అలంకరణ రాత్రి సింహం వాహన సేవ ఉయ్యాల సేవ టీటీడీ బృందం వారికి అన్నమయ్య కీర్తనలు 6.శనివారం ఉదయం డబ్బులు అలంకరణ రాత్రి రథోత్సవం ఉయ్యాల సేవ కోలాటాలు

7.ఆదివారం ఉదయం బంగారం అలంకరణ మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం తంబు గారి పాలెం గ్రామంలోని మారుబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది.రాత్రి అంగరంగ వైభవంగా ఏనుగు వాహన పై గ్రామోత్సవం , 10 గంటలకు టిటిడి బృందం వారిచే కీర్తనలు భక్తి గీతాలు జరిగాయి.చుట్టుపక్కల భక్తులందరూ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ఆరాధనకు భారీగా రావడం జరిగింది. ఈ కార్యక్రమాలు పూజారి సురేష్ అలానే తంబుగారి పాలెం గ్రామస్తులు. ఆలయ ధర్మకర్త కోక్కు సుబ్బరాజు, సలహాదారులు శాంతారామ్ రిటైర్డ్ షార్ (ఎంప్లాయ్) ,ఆలయ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ముని శంకర్, లైటింగ్ గోవిందయ్య సహాయ సహకారాలతో అంగరంగ వైభవంగా భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆరాధన మహోత్సవాలు ఆదివారం తో పూర్తి కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి సురేష్ మాట్లాడుతూ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ఆరాధన మహోత్సవాలకి సహకరించి సహాయం చేసిన భక్తులకు గ్రామస్తులకు ,దాతలకు, ఆలయ ధర్మకర్త కు, ఆలయ సలహాదారులకు ,ఆలయ చైర్మన్ కు శ్రీశ్రీశ్రీ భగవాన్ వెంకయ్య స్వామి అనుగ్రహం తోడుగా ఉంటుందని ఇక రాబోయే రోజుల్లో ఈ తంబుగారి పాలెం లో వెలసిన శ్రీ వెంకయ్య స్వామి ఆలయం పుణ్యక్షేత్రంగా మారుతుందని అన్నారు.

## వినాయక విగ్రహాలు ఏర్పాటు కు స్థలం పరిశీలన

**ఎస్.ఐ వెంకట రాజేష్**



**రావూరు ప్రభ ప్రతినిధి** రావూరు మండలం పరిధిలో నే వినాయక చవితి ఉత్సవాలు జరుపుకొబోతున్న నేపథ్యంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు కొరకు గ్రామస్తులు ఆన్ లైన్ చేసుకొన్నా దరఖాస్తులను ఎస్.ఐ వెంకట రాజేష్,ఏ.ఎస్.ఐ వెంకటేశ్వర్లు తమ సిబ్బంది తో కలసి గ్రామాలకు వెళ్లి క్షేత్ర స్థాయి లో స్థలమును పరిశీలించి.గ్రామ కమిటీలు ఏర్పాటు మరియు వినాయక చవితి ఉత్సవాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి గ్రామస్తులకు అవగాహన కలిపించారు.గణేష్ ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ పోలీస్ సిబ్బందికి సహకరించవలసింది గా ఎస్.ఐ వెంకట రాజేష్ కోరడమైనది.

## వెంకయ్య స్వామి ఆరాధన కార్యక్రమం వెంకటగిరిలో ఘనంగా నిర్వహించారు



**ప్రతినిధి.. వెంకటగిరి** వెంకటగిరి పట్టణంలో వల్లివేడు రోడ్డు లో వెంకయ్యస్వామి ఆశ్రమంలో స్వామి ఆరాధన సందర్భంగా వేడుకగా ఆరాధన కార్యక్రమం ఆశ్రమ నిర్వాహకుడు నక్కల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు ఉదయం అభిషేకాలు కలిసి స్థాపన పల్లకి సేవ పండరి భజన కార్యక్రమాలు తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ మాజీ కోఆర్డినేటర్ మల్లెల శ్రీహరి నక్కల పోలయ్యఆధ్వర్యంలో సత్సంగం సామూహికభజన కార్యక్రమాలు నిర్వహించారు వలివేడ్ రోడ్ లోని వెంకయ్య స్వామి ఆశ్రమం 10 వ వార్డులో వెంకయ్య స్వామి గుడిలో మోపుర్ క్రాస్ రోడ్ దగ్గవో లు గ్రామాల్లో వెంకయ్య స్వామి ఆరాధన కార్యక్రమం అతి వేడుకగా జరిగాయిఅన్నదాన కార్యక్రమాలు రాత్రి సాంస్కృతిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

## డీఎస్సీ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ వాయిదా

**ఆర్. బాలాజీ రావు,జిల్లా విద్యాశాఖ అధికారి,**

**చిట్టమూరు ప్రభ ప్రతినిధి** జిల్లాలోని ఉప విద్యాశాఖ అధికారులకు, మండల విద్యాశాఖ అధికారులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, డిప్యూటీ తహసీల్దారులకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మరియు ఎంఐఎస్ కోఆర్డినేటర్లకు విజ్ఞప్తి. రేపు నిర్వహించాల్సినటువంటి డీఎస్సీ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కార్యక్రమము వాయిదా వేయడమైనది. కావున డిఎస్సీ ఉద్యోగార్ధు లు ఈ విషయాన్ని గమనించి రేపు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కొరకు నెల్లూరుకు రావలసినటువంటి అవసరం లేదని తెలియజేయుచున్నాను రాష్ట్ర కార్యాలయం నుండి సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుపు తేదీని మీకు ఎస్ఎంఎస్ రూపంలో తెలియజేస్తామన్నారు.

## వెదురుపట్టు గ్రామంలో కోడిపందేలపై ఎస్సై అజయ్ కుమార్ మెరుపు దాడి

**11 మంది అదుపులో కోళ్లు, బైకులు, రూ.20,100 నగదు స్వాధీనం**

**డ్రోన్ కెమెరా సాయంతో కోడిపందేల బస్టు**

**జూదాలకు, కోడిపందేలకు చెక్ ఎస్సై అజయ్ కుమార్ ఉక్కుపాదం**

**రెండు రోజుల్లో రెండు దాడులు మండలంలో నేరగాళ్లకు వణుకు**



**ప్రభ ప్రతినిధి - దొరవారిసత్రం** మండలంలో ఎస్సై అజయ్ కుమార్ దూకుడు కొనసాగుతోంది. శనివారం పేకాట స్థావరాన్ని బస్టు చేసిన ఆయన, ఆదివారం సాయంత్రం వెదురుపట్టు గ్రామ సమీపంలో కోడిపందేలపై మెరుపు దాడి చేసి నేరగాళ్లలో చకచకా వణుకు పుట్టించారు. తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు ఆదేశాల మేరకు నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు పర్యవేక్షణలో ఎస్సై అజయ్ కుమార్ బృందం ఈ ఆపరేషన్ నిర్వహించింది. డ్రోన్ కెమెరా సాయంతో కోడిపందేలు జరుగుతున్న ప్రదేశాన్ని గుర్తించి, 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నాలుగు కోళ్లు, ఎనిమిది మోటార్ సైకిళ్లు, రూ.20,100 నగదు స్వాధీనం చేశారు. మండలంలో జూదాలు, కోడిపందేలు, మత్తు పదార్థాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఇవ్వమన్నారు చట్టానికి విరుద్ధంగా జరిగే కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవు అన్నారు ప్రజలు తమ పరిసరాల్లో ఇలాంటి అనుమానాస్పద సంఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి అని స్పష్టం చేశారు. మండలంలో వరుస దాడులతో ఎస్సై అజయ్ కుమార్ పేరు ఇప్పుడు ప్రజల్లో విశ్వాసానికి, నేరగాళ్లలో భయానికి పర్యాయపదంగా మారింది. రెండు రోజుల్లో పేకాట, కోడిపందేలపై దాడులు చేసి ఆయన చూపిన దూకుడు, జిల్లా పోలీస్ విభాగంలోనూ చర్చనీయాంశమైంది.

## వినాయక చవితి వేళ తియ్యని కబురు చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్ ప్రభ ప్రతినిధి** తెలంగాణలో పండుగ వాతావరణం నెలకొంటున్న వేళ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ నిర్వాహకులకు ఒక తీపికబురు అందించింది. వినాయక చవితి, దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసే గణేశ్, దుర్గామాత మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని, అయితే నిర్వాహకులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొంది ఉండాలని స్పష్టం చేసింది.ఈ నెల 27వ తేదీ నుంచి గణేశ్ చతుర్థి ఉత్సవాలు ప్రారంభం కానుండటంతో ప్రభుత్వ నిర్ణయంపై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాజధాని హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో మండపాల ఏర్పాటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ముఖ్యంగా, తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహ నిర్మాణ పనులు తుది ఘట్టానికి చేరుకున్నాయి.ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను ప్రకటించడంతో ఈ ఏడాది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో మండపాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గనుంది.

# ప్రధానోపాధ్యాయ రాష్ట్ర కౌన్సిలర్ గా తాటిపర్తి గంగాధర్ ఎన్నిక .





పీలేరు నియోజకవర్గం ఆర్సి **ఇంచార్జ్ ప్రభ ప్రతినిధి** 24బీ పీలేరు మండల కేంద్రంలో ఆదివారం తాటిపర్తి గంగాధర్ ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా రాయచోటి లో జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఆదివారం ఏపీ రాష్ట్ర ప్రధాన ఉపాధ్యాయుల సంగం ఎన్నికల సమావేశాన్ని నిర్వహించారు అన్నారు, 2025-27 సంవత్స రానికి సంబంధించి ఏపీ ప్రధానోపాధ్యాయుల కమిటీ ని ఎన్నుకోవడం జరిగినదని అన్నారు, అందులో భాగంగా ఏపీ ప్రధానోపాధ్యాయ సంఘం కౌన్సిలర్ గా టి గంగాధర్, ఎం సుబ్బారెడ్డి ,డి సుబ్బరాయుడు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినదని, అదేవిధంగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా మరి కొంతమంది ప్రధానోపాధ్యాయులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు, ఇందులో విశేషం పీలేరు మండలంలో ఉన్న ప్రధాన ఉపాధ్యాయులకు రాష్ట్ర కౌన్సిలర్ పదవి రావడం చాలా సంతోషకరంగా ఉన్నదని వారు తెలిపారు.

## అపారమైన విశ్వాసం... అనంతమైన శక్తి... ఇదే విజయ సాధనకు మార్గాలు.. అని తెలిపిన ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి




**శ్రీ కాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సి ఇంచార్జ్** :శ్రీకాళహస్తిలోని హెల్పింగ్ హాండ్స్ సంస్థ చేస్తున్నా సేవకార్యక్రమంలలో భాగంగా నేడు 165 నెల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక ప్రతిభవంతులకు నిత్యవసరకు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.. అనంతరం హెల్పింగ్ సంస్థ మీద శ్రీకాళహస్తి పట్టణ వాస్తవ్యులు గాయకుడు రచయిత గాంధీ గారు రచించిన.' మీ చేయి అందిస్తే చాలు ఏదైనా సాధిస్తాం.... హ్యాట్సాఫ్ హెల్పింగ్ హాండ్స్...' అనే పాటను ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు ,హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధినేత మునీర్ భాషకు అభినందనలు తెలియజేస్తూ , హెల్పింగ్ హాండ్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలలో తాను కూడా భాగస్వామిని తనవంతు సేవా అందిస్తానని ఈ సందర్భంగా హెల్పింగ్ సంస్థ అధినేత మునీర్ భాషను కోరారు. హెల్పింగ్ హాండ్స్ సంస్థ వచ్చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకున్న ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి వారికి తోచిన విధంగా పేదలకు సహాయం చేయాలని సందర్భంగా కోరారు. పై కార్యక్రమంలో సంస్థ సభ్యులు గరికపాటి రమేష్, రాజేశ్వరరావు, బాబా ఫరీద్, హరి, కంట ఉదయ్, యువతరం సేవా సమితి యువకిషోర్.... మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.

# పిల్లల ఆహార విషయంలో రాజీ వద్దు మన బిడ్డలు లాగే చూడండి

### బొజ్జల బృందమ్మ హెచ్చరిక




**శ్రీకాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సి ఇంచార్జ్** :వసతి గృహాల్లో ఉన్న పిల్లలను మన పిల్లలు లాగే చూసుకోవాలే కానీ ఏదో వారికి వండామా వడ్డించామా అన్న ధోరణితో వ్యవహరిస్తే చర్యలు తప్పదని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ హెచ్చరించారు. ఆదివారం రేణుగుంట లోని బీసీ వసతిగృహంతో పాటు విమానాశ్రయంలో ఉన్న గురుకుల పాఠశాలలో కూడా ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించిన ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం రాజీ పడకుండా పరిపూర్ణమైన ఆరోగ్యకర ఉత్పత్తులను అందిస్తున్నాయని, అయితే నిర్వాహకులు నాణ్యతతో కూడిన వంట వండియడంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిలదీశారు. మరొకమారు తాను ఇక్కడికి ఏదో ఒక రోజు తనిఖీకి వస్తానని అప్పుడు కూడా ఆహారం ఇలానే ఉంటే తీవ్రమైన చర్యలు తప్పదని హెచ్చరించారు. పిల్లలకు మంచి ఆహారం అందించడంలో కూటమి ప్రభుత్వం వెనకడుగు వేయదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, నాయకులు బాబు, రవి, కన్నన్ రెడ్డి, దినేష్, మేరీ, జయ సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరు మృతి మరొక వాహనదారుడికి తీవ్ర గాయాలు...



**పెళ్లకూరు:ప్రభ ప్రతినిధి** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం చిల్లకూరు గ్రామ సమీపంలో గతంలో ఉన్న డీజే టెక్స్ టైల్స్ ఫ్యాక్టరీ ఎదురుగా సుమారు సాయంత్రం 6:30 సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఒకరు మృతి చెందడంతోపాటు, మరొక వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల కథనం మేరకు తొట్టంబేడు మండలం కొమ్మనగుంట గ్రామానికి చెందిన రోశయ్య(25) చిల్లకూరు గ్రామంలోని ఇటీవల వివాహం అయిన ఇంటికి వివాహ విందు నిమిత్తం వచ్చి తిరుగు ప్రయాణంలో సర్వీస్ రోడ్ నుంచి నాయుడుపేట వైపు వెళుతుండగా నాయుడుపేట వైపు నుండి చిల్లకూరు వడ్డె పాలెం గ్రామానికి చెందిన చామర్తి కృష్ణయ్య(39) తన ఇంటికి వస్తుండగా అదుపుతప్పి రెండు బైకులు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన కృష్ణయ్యను, రోశయ్యను స్థానికులు 108 కు సమాచారం ఇవ్వడంతో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో తలకు బలమైన గాయం తగిలిన చామర్తి కృష్ణయ్య మార్గమధ్యంలోనే మృతి చెందాడు. మరణించిన కృష్ణయ్యకు భార్య మోహనమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కలడు. పెద్ద కుమార్తె చంద్రలేఖ ఇంటర్మీడియట్ ఫస్టియర్, కుమారుడు శ్రీనాథ్ పదవ తరగతి, చిన్న కుమార్తె ప్రవీణ ఎనిమిదో తరగతి చదువుతున్నారు. ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న కృష్ణయ్య చనిపోవడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరు అవుతున్నారు. వడ్డీ పాలెం గ్రామంలో ఈ సంఘటనతో విషాదఛాయలు అలుముకున్నాయి. మరో వాహనదారుడు రోశయ్య నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ సంఘటనపై పెళ్ళకూరు ఎస్సై కె. నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పీలేరు లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "ఓట్ చోర్ - గద్ది చోడ్" నిరసన ర్యాలీ.

జిల్లా ఇంచార్జ్ **ఆగస్టు 24(ప్రభ ప్రతినిధి ):** ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న "ఓట్ చోర్ గద్ది చోడ్" ఉద్యమంలో భాగంగా ఆదివారం పీలేరు పట్టణంలోని విస్తృత స్థాయిలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బాలిరెడ్డి సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. బిఆర్ అంబేద్కర్ సర్కిల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ, "రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తూ మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని గత ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ తో కలిసి దొంగ ఓట్లతో బీజేపీ ప్రభుత్వం కుమ్మక్కు అయిందని దీనికి సంబంధించిన పూర్తి సాక్షాలను రాహుల్ గాంధీ స్వయంగా బెంగళూరులో 90 నిమిషాలపాటు ప్రెస్ మీట్ లో వివరించారని అన్నారు.ఉన్న ఓట్లు తొలగించి లేని ఓట్లు యాడ్ చేయడం ద్వారా ఎన్నికల్లో గెలపొందారని లోక్సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శిస్తూనే వస్తున్నారని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని కాపాడుతుందని మరియు ఓటరు హక్కులను మన చివరి శ్వాస వరకు కాపాడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటి ఉపాధ్యక్షుడు హిదైతుల్లా హుస్సేని, గుర్రంకొండ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సమీర్ అనేక మంది




కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా తప్పుపట్టారు.

# బంచరాయితండలో అంబరాన్నంటిన తీజ్ సంబరాలు.

### బంజారాల సంప్రదాయాని కి ప్రత్యేక తీజ్.
### గంగమ్మ ఒడిలో చేరుకున్న తీజ్.
### బానోత్ దేవేందర్ నాయక్.




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**(కురవి)ఆగస్టు24 (ప్రభ): బంజారాల సంప్రదాయక ప్రతికైనా తీజ్ పండుగను బంచరాయితండాలో ఆదివారం తండా వాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కురవి మండల కేంద్రంలోని బంచరాయితండ లో తీజ్ ను గంగమ్మ ఒడిలోకి నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు బానోత్ దేవేందర్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బానోత్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.పండుగ తొమ్మిది రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయి. తొమ్మిదో రోజు నిమజ్జనం చేస్తారని తెలిపారు.ఈ తీజ్ పండుగను పెళ్లి కానీ గిరిజన యువతులు ఘనంగా నిర్వహిస్తారని బంజారాల సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక పండుగ తీజ్ అని అన్నారు. బోరడి ఝుప్కెరో తీజ్ పండుగ ప్రత్యేక ఘట్టం.తీజ్ పండుగలోనే బోరడి ఝుప్కెరో కార్యక్రమం ఒక ప్రత్యేక ఘట్టం.బోరడి అంటే రేగు ముళ్లని,ఝుప్కెరో అంటే గుచ్చడం అని అర్థం బుట్టల్లో గోధుమలను చెల్లి రోజు సాయంత్రం బోరడి ఝుప్కెరో కార్యక్రమం నిర్వహిస్తారు. ఢమోళి చుర్మో.....బియ్యం పిండితో రొట్టెలు చేసి బెల్లం ను కలిపి ముద్దను చేసి మేరమా భవాని అమ్మవారికి సమర్పించే కార్యక్రమాన్ని ఢమోళి అంటారు. గాన్ గోర్ పూజా.......తొమ్మిదో రోజు తమ బంజారా ఆరాధ్య దేవతల ప్రతి రూపాల ను మట్టితో చేసి పూజించి వారికి పెళ్లి చేస్తారు.అబ్బాయి ( డోక్ర )అమ్మాయి( డోక్రి ) ప్రతి రూపాలను మట్టితో చేసి ఆరాధిస్తారు.పెళ్లి కానీ ఆడ పిల్లలు తమను డోక్రిలుగా ఊహించుకుంటారు.పెళ్లి అయితే తమ వంటింటిని వదిలి వెళ్లవలసి వస్తుందని దుఃఖంతో ఏడుస్తారు.వారిని సోదరులు ఓదార్పుతారు.బావ వరుస వారు ఆట పట్టి స్తూ కొంచెం దుఃఖం కొంచెం ఆనందం తో ఈ పండుగ కొనసాగుతుంది.యధావిధిగా తీజ్ కార్యక్రమం తొమ్మిదో రోజున తీజ్ బంజారా లు ఘనంగా పూజించుకుంటారు. తీజ్ నిమర్జనానికి బంధు మిత్రులందరికీ ఆహ్వానిస్తారు. కొత్త బట్టలు ధరించి అత్యంత పవిత్రంగా మేరమా భవాని సేవాభాయ (సేవాలాల్) కు పూజలు నిర్వహిస్తారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాదులు గ్రామ పెద్ద మనుషు లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన హాస్పిటల్ ను సందర్శించిన వైఎస్ఆర్సిపి స్టేట్ లీగల్ సెల్ కోఆర్డినేటర్ జల్లా సుదర్శన్ రెడ్డి



**రాయచోటి ప్రభ ప్రతినిధి:**బండి వాళ్ళ పల్లె కీ చెందిన పెనుగొండ విశ్వనాథ్ రెడ్డి కుమారుడు పెనుగొండ భాస్కర్ రెడ్డి జనరల్ మెడిసిన్ నూతనంగా గాలివీడు లో ప్రారంభించిన ఆదిత్య హాస్పిటల్ ను స్టేట్ లీగల్ సెల్ కోఆర్డినేటర్ జల్లా సుదర్శన్ రెడ్డి సందర్శించారు. విశ్వనాథరెడ్డి భాస్కర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి కి స్వాగతం పలికారు. వారి హాస్పిటల్ సక్సెస్ ఫుల్ గా జరగాలని బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రామాంజులురెడ్డి ,ఉమా ప్రభాకర్, ఎంపీటీసీ టమటం చిన్న రెడ్డి , వైసిపి మండల యూత్ లీడర్ మంచూరి వెంకటరమణారెడ్డి , వాటర్ షెడ్ చైర్మన్ నల్లబత్తిని రమణారెడ్డి, జల్లా ధనుంజయ్ రెడ్డి, స్టేట్ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి నల్లబత్తుల వెంకటరెడ్డి ,జల్లా మల్ రెడ్డి,బుక్కపట్నం విష్ణ , ఉయ్యాల వాళ్ళ పల్లి ధర్మారెడ్డి , హిటాచి రమణా రెడ్డి, చిన్నకోట్ల హరి

# గూడూరులో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



**ప్రభ గూడూరు డివిజన్ ప్రతినిధి** గూడూరు పట్టణంలో ఆదివారం ఒకటి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు సమాజంలో మంచి ప్రవర్తనతో మెలగాలని, చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అదేవిధంగా రానున్న వినాయక చవితి ఉత్సవాలలో చట్ట విరుద్ధమైన ప్రజాశాంతికి భంగం కలిగించే అసంఘటిత కార్యకలాపాలలో పాల్గొనకూడదని పోలీసులు రౌడీ షీటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ సీఐ శేఖర్ బాబు, రెండో పట్టణ సీఐ శ్రీనివాస్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వారిచే బాల్ బ్యాడ్మింటన్ క్రీడా దుస్తులు పంపిణీ



**శ్రీకాళహస్తి, టౌన్ ప్రభ ప్రతినిధి**బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు ఈనెల 29 30 31 తేదీలలో ప్రకాశం జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొననున్నారు. వీరి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు కావలసిన క్రీడా దుస్తులు పసుపులేటి కోదండరామయ్య, పసుపులేటి పార్థసారథి ఇవ్వడం జరిగింది. వారు క్రీడాకారుల ఉద్దేశిస్తూ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి రాష్ట్ర స్థాయిని ఉంటే జాతీయ స్థాయికి ఎదగాలని మహిళలు అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండాలని క్రీడా ఉద్యోగ విద్య అన్ని రంగాల్లోనూ ఉండాలి అన్ని వీరికి మా ట్రస్ట్ నుంచి ఎటువంటి సహాయం కావాలన్నా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఫిజికల్ డైరెక్టర్ నరసింహారావు చిత్తూరు జిల్లా బాల్బ్యాట అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ వెంకట స్వామి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో రేపటి నుంచే రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ

**శ్రీ కాళహస్తి : టౌన్ ప్రభ ప్రతినిధి :**శ్రీకాళహస్తిలో సోమవారం నుంచి రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు ఆర్డీవో భాను ప్రకాశ్ రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తిలో సుమారు 11 వేల స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. 5 రోజులు పాటు ప్రజల ఇళ్ల వద్దకే వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది వచ్చి అందజేస్తారన్నారు. ప్రతీ ఒక్కరు తమ ఇంటి వద్ద ఉండి ఈ-కేవైసీ చేసి తీసుకోవాలన్నారు. అభ్యంతరాలు ఉంటే ఎం ఆర్ ఓ దృష్టికి తీసుకురావాలని కోరారు.



# చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన పులివర్తి సుధా రెడ్డి

**రొంపిచర్ల (ప్రభ ప్రతినిధి):-** తెలుగుదేశం కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన పులివర్తి సుధా రెడ్డి ని ఘనంగా సత్కరించిన మహిళలు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది.ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా శ్రీ శక్తి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది.చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలంలో కొద్దిరోజుల మునుపు ఉమ్మడి మంగళం పంచాయతీలో మహిళలతో శ్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు.30వ తేదీ చంద్రగిరి నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో నిర్వహించే శ్రీ శక్తి విజయోత్సవ సభలో విజయవంతం చేయాలని మహిళలకు పిలుపునిచ్చిన పులివర్తి సుధా రెడ్డి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు మెగా డీఎస్సీ.....తల్లికి వందనం, దీపం పథకం ద్వారా తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగింది అని తెలిపారు.చంద్రగిరి నియోజకవర్గంలో మహిళలకు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా.... స్కిల్ డెవలప్మెంట్ సహకారంతో ఉచిత టైలరింగ్, జూట్ బ్యాగ్, జాబ్ మేళా , స్వయం ఉపాధి ఆన్లైన్ డిజిటల్ కామర్స్ ద్వారా తినుబండారాలు, పచ్చళ్ళు అమ్ముకోవచ్చు......ఉపాధి హామీ పథకంలో మహిళలకు ఉపాధి కల్పించడం జరిగింది.చంద్రగిరి నియోజకవర్గాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరింత ముందుకు వెళ్తున్నట్లు మహిళలకు తెలిపిన పులివర్తి సుధా రెడ్డి.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సొంత మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టి అంతా చంద్రగిరి నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయాలా అని ఆలోచిస్తారు...అనంతరం



పంచాయతీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నరు.పంచాయతీలలోని చిన్నచిన్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చిన మహిళలు. మహిళలు చెప్పిన సమస్యలను ఎమ్మెల్యే, అధికారులు దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళలు పాల్గొన్నారు

# టీటీడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి తల్లి గారి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చల్లా రామచంద్రారెడ్డి.



**రొంపిచర్ల (ప్రభ ప్రతినిధి) :-** ఆదివారం రోజు ఉదయం తిరుపతి పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి తల్లి ఇటీవల మరణించడంతో,ఈ రోజు ఆమె దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా బాబురెడ్డి మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్టేట్ లెవెల్ అమరావతి ఛాంపియన్ షిప్ ఆల్ స్పోర్ట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మండిపల్లి రాంప్రసాద్, నారా రోహిత్, చల్లా బాబురెడ్డి.



**రొంపిచర్ల (ప్రభ ప్రతినిధి)** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జరిగిన స్టేట్ లెవెల్ అమరావతి ఛాంపియన్ షిప్ ఆల్ స్పోర్ట్స్ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ,సిని హీరో నారా రోహిత్, పుంగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చల్లా బాబురెడ్డి , శాప్ చైర్మన్ రవి నాయుడు, డైరెక్టర్ గిరీష్,తుడా చేర్మెన్ డాలర్ దివాకర్ రెడ్డి,మరియు కూటమి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# స్వామి వారు చూపిన మార్గంలో ఆధ్యాత్మిక సేవకు సాధన.... శ్రీ సత్య సాయి సేవా సంం

**శ్రీ కాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సి ఇన్చార్జ్ :** శ్రీ సత్య సాయి బాబా వారి 100వ జన్మదిన వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రశాంతి నిలయానికి వచ్చే లక్షలాదిమంది భక్తులకు ఏ విధమైన సేవలు అందించాలని విషయంపై తిరుపతి జిల్లాలోని సాయి సేవకులందరూ జిల్లా స్థాయి సేవాదళ్ శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పట్నంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో ఉన్న శ్రీకాళహస్తి సాయిబాబా మందిరంలో సమావేశం ఏర్పాటు చేశారుఎంఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు చుండూరు సురేంద్ర, రాష్ట్ర సేవా కోఆర్డినేటర్ శ్యాం ప్రసాద్, రాష్ట్ర జాయింట్ సేవా కోఆర్డినేటర్ విశ్వనాథరెడ్డి, స్నేహలతలు పుట్టపర్తిలో చేపట్టవలసిన సేవల గురించి దిశా నిర్దేశం చేశారు. అలాగే యువతకు సంబంధించిన కార్యక్రమాలను గురించి రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్ గౌతమ్ తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అమర్నాథ్, జిల్లా స్థాయి సంస్థ పదాధికారులు, సమితి కన్వీనర్లు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి సమితి కన్వీనర్ పాండురంగయ్య మరియు వారి బృందం వచ్చిన వారికి తగిన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వచ్చిన భక్తులకు సేవలపై శిక్షణ కార్యక్రమం జరిగింది. దీనిలో ప్రశాంతి సేవా ల ప్రాముఖ్యత, ప్రశాంతి సేవలు, శ్రీ సత్యసాయి సేవా సంస్థల మహిళా పాత్ర ,నిత్య నారాయణ సేవ, గ్రామ సేవలు, ప్రశాంతి సేవలు, శ్రీ సత్యసాయి సేవా సంస్థ యువత కార్యక్రమాలు , స్వామి వారు చూపిన మార్గంలో ఆధ్యాత్మిక సేవకు సాధన ,భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శత వర్ష జన్మదిన దినోత్సవ కార్యక్రమాలు పై అవగాహన కల్పించారు. ఆఖరిన మంగళహారతో కార్యక్రమాన్ని ముగించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ...... మానవసేవే మాధవసేవ.., కావున రాబోవు శ్రీ సత్య సాయి బాబా వందవ జన్మదినోత్సవ



వేడుకలకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులు విచ్చేస్తారు, వారికి సేవలు చేస్తే స్వామివారి సేవ చేసినంత పుణ్యం కలుగుతుందని తెలిపారు.

# సంబే పల్లి మండలం దేవపట్ల గ్రామంలో జి ఎం సి కన్వెన్షన్ హాల్లో ఆవుల వేణుగోపాల్ రెడ్డి దశ కర్మ కార్యక్రమంలో పాల్గొనీ వారికి ఘనంగా నివాళులర్పించిన నాయకులు



**రాయచోటి ప్రభ ప్రతినిధి:** ఆవుల వేణుగోపాల్ రెడ్డి కుమారులు మాజీ బీసీ ఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి. ఆవుల హర్షవర్ధన్ రెడ్డి. మల్లికార్జున రెడ్డి.వారితో కలిసి మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్. వైఎస్ఆర్ సిపి పంచాయతీరాజ్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి. వైఎస్సార్సీపీ రాష్ట్ర రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. వైఎస్సార్ సీపీ నాయకులు శివశంకర్ యాదవ్. సురేష్ కుమార్ రెడ్డి. దశ కర్మ పాల్గొన్నరూ. ఆవుల వేణుగోపాల్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారు సంబే పల్లి మండలానికి వారి గ్రామానికి ఎన్నో సేవలు అందించి మరుపురాని ఓ మధుర జ్ఞాపకంగా ప్రజల హృదయాల్లో నిలిచిన నాయకుడు అని వారు కొనియాడారు.

# ముస్లిం సోదరులతో పోలీసులు సమావేశం



**ప్రభ గూడూరు డివిజన్ ప్రతినిధి** గూడూరు పట్టణంలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐ శేఖర్ బాబు ఆదివారం ముస్లిం సోదరులతో సమావేశం నిర్వహించారు. రానున్న వినాయక చవితి ఉత్సవాలను గూడూరు పట్టణంలో ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకునేందుకు ముస్లిం సోదరుల సహకారం అవసరమని వారిని కోరారు. వివాదాలకు తావు లేకుండా మంచి వాతావరణంలో అందరి సహకారంతో చవితి ఉత్సవాలను ఆనందంగా నిర్వహించేందుకు ముస్లిం సోదరులు సహాయ సహకారాలు ఎంతో అవసరమని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణానికి చెందిన పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లలకు స్కాలర్ షిప్ పంపిణీ చేసిన బయోజహీ ప్రగతి కంపెనీ



**చిట్టమూరు ప్రభ ప్రతినిధి** మండలంలోని ఆరవపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రముఖ బహుళ జాతి పురుగుల మందు కంపెనీ బయో స్టార్ట్ ఇండియా లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేయడం జరిగింది. ఒక్కొక్క విద్యార్థికి 2500 చొప్పున 20 మంది విద్యార్థులకు గాను 50 వేల రూపాయలు స్కాలర్షిప్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు మంజుల, కంపెనీ ఏ ఎస్ ఎం నరసింహారెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ ఓ మురళి మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి

## చిట్టమూరు సబ్ ఇన్స్పెక్టర్ చిన్న బలరామయ్య



**చిట్టమూరు ప్రభా ప్రతినిధి** చిట్టమూరు మండలంలో వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఉత్తర్వుల మేరకు వినాయక చవితి ఉత్సవాలు ఎలా జరుపుకోవాలి,ఎలా అనుమతులు పొందాలనే విషయాలు కొన్ని సూచనలు ఇవ్వడం జరిగిందని చిట్టమూరు సబ్ ఇన్స్పెక్టర్ చిన్న బలరామయ్య తెలిపారు. చిట్టమూరు పోలీస్ స్టేషన్లో మీడియాతో మాట్లాడుతూ గ్రామాల్లో వినాయక చవితికి బొమ్మలను ఏర్పాటు చేసి ఉత్సవాలు జరుపుకునే వారు తప్పని సరిగా ముందుగా అనుమతులు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చిట్టమూరు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండానే ఒక పోర్టల్ ను క్రియేట్ చేయడం జరిగిందన్నారు. గణేష్ ఉత్సవాలు డాట్ నెట్ ద్వారా ఆన్లైన్లో అనుమతి పొందవచ్చు అన్నారు. అనంతరం డీజే లకు పూర్తిగా అనుమతి లేదు అని అన్నారు . మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నిమజ్జనం సమయం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకే లిఅనుమతి ఉందని తెలిపారు. పోలీసులకు సహకరించి ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి పండగ జరుపుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం



**ప్రభ గూడూరు డివిజన్ ప్రతినిధి** గూడూరు పట్టణంలోని శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్ నెలలో ఒకరోజు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని గమల్లపాలెంలోని ఓం సాయిరాం వసతి గృహంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాత మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ.. వృద్ధులు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వైద్యుల సలహాలు పాటించాలన్నారు. తాను చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకృష్ణ పరమాత్మ ఆశీస్సులు, కీర్తిశేషులైన తన తల్లిదండ్రులు బండి కృష్ణయ్య బండి వనమ్మ గారి దీవెనలు, అదేవిధంగా మయూరి స్వీట్స్ బేకరీ వనజా కృష్ణ కళ్యాణ మండపం సహాయ సహకారాలతో తాను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి మహేశ్వరి, వృద్ధాశ్రమం కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు.

# అక్రమంగా చెరువు కట్ట పై వేప చెట్లు నరికి వేత

## కూటమి నేత జేబులో అక్రమ సొమ్ము జమ అడ్డుకున్న గ్రామస్తులు

**చిట్టమూరు ప్రభ ప్రతినిధి:** మండల కేంద్రంలోని ఈశ్వరవాక కట్టపై దట్టంగా పెరిగిని వేప చెట్లను మండలంలోని ఓ కూటమి నేత అక్రమంగా నరికేసి సొమ్ము చేసుకుంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు.అక్రమంగా నరికివేసిన వేప దుంగలను ట్రాక్టర్ కు లోడ్ చేస్తారనే సామాచారం రావడం తో అడ్డుకునేందుకు చెరువు కట్ట వద్దకు చేరుకున్న గ్రామస్తులు అడ్డు వడతారన్న విషయం



తెలుసుకున్న ఆ బడా కూటమి నేత,ఓ అధికారి ద్వారా గ్రామస్తులకు ఫోన్ చేయించి సాయంత్రం మాట్లాడుకుందాం నలుగురు మాత్రమే రండి అని చెప్పడంతో వస్తే గ్రామస్థులం అందరం వస్తాం అని తెగేసి చెప్పారు.అనంతరం గ్రామస్తులు మీడియా తో మాట్లాడుతుచెరువుకట్లపై ఉన్న వేప చెట్లను వేలం పాటను నిర్వహించి వచ్చిన ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి ఖర్చు చేయాలని సర్పంచ్ అటవీ అధికారులు చేత ప్రతిపాదనలో సిద్ధం చేశారు అటవీ శాఖ అధికారులు వృక్ష సంపదను లెక్కకట్టి 2.76 లక్షలు రూపాయలు సొమ్ము చేస్తాయని ప్రతిపాదించారు ఈలోపు కోట వినేత చెరువు కట్టలపై ఉన్న వేప చెట్లను అక్రమంగా నరికి వేయించి టక్టర్లు ద్వారా నాయుడుపేటకు తరలించి వచ్చిన సొమ్మును తన జేబులో వేసుకున్నట్టు గ్రామస్తులు తెలియజేశారు కనుక ఈ వేప చెట్లు ద్వారా వచ్చే సొమ్మును కోటమనేత జోబిలోకి పోనివ్వకుండా కట్టడి చేసి పంచాయతీకి ఉపయోగపడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed published & owned by R.VINAY D.NO 1_4/4_20 kamakotinagar Vijayawada. Krishna dist ANDHRAPEDESH. Printed at Arunodaya note bookmanufactureees P Ltd. H no 33..5..8.papaiah streetseetharamapuram Vijayawada 520002 Krishna district.ANDHRAPRADESH. Editor : R. Vinay. Executive Editor : Valipi Srinivasulu.Cell no; 9494181170 Title Code : APTEL/16168 RNI NO. 2022/83523